క్లుప్తంగా

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న భారతిదివ్య

ఇచ్ఛాపురం: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య అన్నారు. రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వినాయక చవితిని పురస్కరించుకుని విద్యార్థులకు శనివారం పలు పోటీ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు రూ. 20 లక్షల బీమా మంజూరు



కాసులమ్మకు చెక్కును అందజేస్తున్న బ్యాంకు అధికారులు

నందిగాం: నందిగాం మండల కేంద్రానికి చెందిన రైతు డిక్కల గణపతిరావుకు ఏపీజీవీబీ నుంచి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా మంజూరైంది. గణపతిరావు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు. దీంతో బ్యాంకు ఖాతాదారుడిగా ఉన్న గణపతిరావు ఎస్‌బీఐ జనరల్ బీమా చేసుకోవడంతో, అతని భార్య కాసులమ్మకు శనివారం బ్యాంకు రీజనల్ మేనేజర్ అనంతరావు, మేనేజర్ కిషోర్, జేసీఎస్ కన్వీనర్ జయరాం చేతుల మీదుగా 20 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

పాఠశాల సందర్శన



పాఠశాలను పరిశీలిస్తున్న తిలక్

నందిగాం: నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలు కొత్త అందాన్ని సంతరించుకున్నాయని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. పోతలూరు ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తితో కలిసి ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జగనన్న గోరుముద్ద పథకం అమలుపై ఆరా తీశారు. నాయకులు కురమాన బాలకృష్ణ, చిన్ని జోగారావు, తమిరె రాజు, బలరాం, బొమ్మాళి గున్నయ్య పాల్గొన్నారు.

రెండో వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం' రేపు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ రెండో వార్డులో ఈ నెల నాలుగో తేదీన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ శనివారం తెలిపారు. కోసంగిపురం, నెమలి, నెమలినారాయణపురం, సాయిబుల కాలనీల్లో నిర్వహించే కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొంటారన్నారు.

సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ రెండో వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు జగనన్న పోషకాహార కిట్లను కౌన్సిలర్ బడగల సుజాత శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ బడగల బల్లయ్యనాయుడు, కౌన్సిలర్ జోగి సతీష్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, సచివాలయాల మహిళా పోలీసు కన్యాకుమారి పాల్గొన్నారు.

కాలువ పనులు ప్రారంభం



శంకుస్థాపన చేస్తున్న గిరిబాబు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 16వ వార్డు శ్రీనివాసనగర్‌లో సీసీ కాలువ నిర్మాణ పనులకు చైర్మన్ బళ్ల గిరిబాబు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.2.60 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎం.సురేష్‌బాబు, బి.క్రిష్ణారావు, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, వార్డు ఇన్‌చార్జి మార్పు యుగంధర్, కౌన్సిలర్లు పిచ్చుకల అజయ్, సవర సోమేష్, కో-ఆప్షన్ సభ్యుడు రోణంకి శ్రీనివాసరావు, మున్సిపల్ డీఈ బళ్ల హరి పాల్గొన్నారు.

వైఎస్సార్ మార్గం అనుసరణీయం

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చూపించిన మార్గం అందరికీ అనుసరణీయమని వక్తలు అన్నారు. ఆయన 14వ వర్ధంతిని టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో శనివారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజన్న పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. కవిటి బస్టాండ్ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు నివాళులర్పించారు. పేదల గుండెచప్పుడు రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఇచ్ఛాపురం మండలం బెల్లుపడ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.



కాశీబుగ్గ: సంత మైదానంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు



మందస: రట్టి గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ దొక్కరి దానయ్య తదితరులు



మందస: బీవైఆర్‌పురంలో మొక్కలు నాటుతున్న యువత



కవిటి: కొత్తపుట్టుగలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎమ్మెల్సీ రామారావు



కోటబొమ్మాళి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు బాదాన మురళీ



టెక్కలి: పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం బస్తాలు పంపిణీ చేస్తున్న దువ్వాడ వాణి



టెక్కలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు మంజు తదితరులు



సంతబొమ్మాళి: నౌపడలో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి తదితరులు నివాళులు



కంచిలి: కేసరపడలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకుడు క్రిష్ణారావు తదితరులు



టెక్కలి: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు పరమేశ్వరరావు, మధుసూదనరావు



కంచిలి: రైల్వేస్టేషన్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తదితరులు



సోంపేట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నాయకులు ఉదయ్‌కుమార్, గురయ్యనాయుడు తదితరులు



ఇచ్ఛాపురం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో మహానేతకు నివాళులర్పిస్తున్న సీడాప్, రెడ్డిక కార్పొరేషన్ల చైరన్లు సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరావురెడ్డి



మందస: ఉమాగిరి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



టెక్కలిలో ఆత్మశాంతి ర్యాలీ నిర్వహిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి



కోటబొమ్మాళి: రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు నివాళులు



నందిగాం: మర్లపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



ఇచ్ఛాపురం: రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ,ఎమ్మెల్సీ రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

పారదర్శకంగా ఓటర్ల జాబితా

- డీఎల్‌పీవో ఐవీ రమణ

కవిటి: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాల్సిన బాధ్యత మండల యంత్రాంగంపైనే ఉందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో ఐవీ రమణ రమణ అన్నారు. కవిటి మండల అధికారులతో కలిసి ఇద్దివానిపాలెంలో ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను శనివారం తనిఖీ చేశారు. ఇటీవల గ్రామస్థాయిలో ఓటర్ల జాబితా తొలగింపుల ప్రక్రియ నిర్వహించారు. ఈ సర్వే ఏమేరకు పారదర్శకంగా నిర్వహించారనే అంశంపై డోర్ టుడోర్ విచారణ చేస్తున్నామన్నారు. ప్రధానంగా చనిపోయిన వారి ఓట్లు ఓటర్ జాబితాలో తొలగింపులు విధిగా జరగాలన్నారు. డబుల్ ఎంట్రీలు కూడా సరైన ఆధారాలతో సరిపోల్చి ఒకచోట తొలగించి కేవలం సరైన ప్రదేశంలోనే సదరు వ్యక్తికి ఓటు కల్పించాలన్నారు. ఒక పంచాయతీ పోలింగ్ కేంద్రం నుంచే వేరొక ప్రాంతానికి ఏదైనా హేతుబద్ధమైన కారణంతో నివాసం మారినప్పుడు సరైన నివాస ధ్రువీకరణపత్రాన్ని ఆధారంగా చూపి అక్కడ మాత్రమే సదరు వ్యక్తికి ఓటుహక్కు కల్పించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో చేసి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. తహసీల్దార్ పి.శేఖర్, సీఎస్‌డీటీ సంతోష్ కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



కవిటి: ఇద్దివానిపాలెంలో విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీఓ ఐవీ రమణ, తహసీల్దార్ శేఖర్

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: వ్యవసాయంలో మార్పులు చేయాలని ఏపీ వ్యవసాయ అధ్యాపకుల సమన్వయకర్త డి.రవికుమార్ అన్నారు. సంతసీతారంపురం గ్రామంలోని సైకో వ్యవసాయ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతుల శిక్షణలో భాగంగా శనివారం పాల్గొని మాట్లాడారు. భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూరగాయలు, ఉద్యానవన పంటలు, ఇతర వాణిజ్య పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవామృతం, బీజామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి పద్ధతులు అమలు చేయాలన్నారు. పంటలు దిగుబడి పెరుగుదల, యాజమాన్య ఖర్చులు తగ్గుదల వల్ల మాత్రమే రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.మోషపాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవికుమార్

రిమ్స్ అన్నపూర్ణకు రూ.25 వేల విరాళం

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో సత్యసాయి అన్నపూర్ణ సేవా సంఘం చేస్తున్న సేవలకు వరం చారిటబుల్ ట్రస్టు రూ. 25 వేలు విరాళం ప్రకటించింది. ఈ మొత్తాన్ని మేజింగ్ ట్రస్టీ అందవరపు ప్రసాద్, సంతోష్, పైడి శెట్టి జయంతిలు తమ తండ్రి అందవరపు వరాహ నరసింహం(వరం) జ్ఞాపకార్థం అన్నపూర్ణ పథకం అధ్యక్షుడు గంగుల రమణబాబుకు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. రిమ్స్‌లో నిర్వహిస్తున్న ఈ పథకం స్థాపనకు తమ తండ్రి వరం చేసిన కృషిని గుర్తుచేశారు. నిరంతరం రోగుల సహాయకులు 500 మందికి అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర రామచంద్రరావు, ఆరసవెల్లి సూర్యనారాయణ దేవస్థానం పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, బోయిన గోవిందరాజులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ



పింఛన్లు అందజేస్తున్న యశోద

సోంపేట: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద అన్నారు. పలాసపురం పంచాయతీలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు, సర్పంచ్ తడక జోగారావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

7న భూలోకమ్మ ఆలయ ప్రతిష్ట

కాశీబుగ్గ: వీరభద్రాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన భూలోకమ్మతల్లి ఆలయం, విగ్రహ ప్రతిష్టామహోత్సవాన్ని ఈ నెల ఏడో తేదీన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఆలయ ప్రతిష్టాపకులు కొర్ల జనార్దనరావు, లోలాక్షి, మురళీకృష్ణ చౌదరి, శిరీష ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతోందన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎంపీపీ రోణంకి ఉమ
- కోటబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం

కోటబొమ్మాళి: మండలంలోని 38 పంచాయతీల్లో నెలకున్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ రోణంకి ఉమ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పెద్దబమ్మిడి సచివాలయాన్ని సుదూరంలోని తిలారు ప్రాథమిక వైద్యశాల పరిధి నుంచి నిమ్మాడ పీహెచ్‌సీ పరిధిలోకి చేర్చాలని పెద్దబమ్మిడి ఎంపీటీసీ సభ్యుడు మెండ జగన్నాథం కోరారు. దీనికి జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు బదులిస్తూ డీఎంహెచ్‌వోతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. అర్హులైనవారు సొంతస్థలంలో కాలనీ ఇల్లు నిర్మించుకునేందుకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గృహనిర్మాణశాఖ ఏఈ పాపినాయుడు సూచించారు. ఎత్తురాళ్లపాడు ప్రాథమిక పాఠశాలలో ఏడాది కిందట బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం ఎస్.గుర్రయ్య చార్జి, రికార్డులు అప్పగించడం లేదని, దీంతో పాఠశాలలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని.. తగుచర్యలు చేపట్టాలని సర్పంచ్ తలగాన గణపతి కోరారు. సమావేశంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఆర్.మల్లయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉమ

కృత్రిమ మేధకు ప్రాధాన్యం

ఎచ్చెర్ల క్యాంపస్: భవిష్యత్తులో కృత్రిమ మేధకు ప్రాధాన్యత పెరుగుతోందని విట్ సీఎస్‌ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లం జయప్రకాష్ అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం కంప్యూటర్ సైన్స్ డిపార్టమెంట్ విద్యార్థులకు ప్రస్తుతం సాంకేతిక ప్రగతిలో కృత్రిమ మేధ అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. పరిశ్రమల్లో విస్తృతంగా కృత్రిమ మేధ వినియోగిస్తున్నారన్నారు. పరిశ్రమల్లో మానవ వనరుల వినియోగం భవిష్యత్తులో తగ్గుతుందన్నారు. వేగంగా పని జరగటం, ఎక్కువ పని గంటలు నిర్వహణ ఉంటుందన్నారు. నిర్వహణ ఖర్చు తగ్గటం వల్ల వస్తుల విలువ సైతం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణ మూర్తినాయుడు పాల్గొన్నారు.

7న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: ఈనెల ఏడో తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మిమిక్రీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు నుంచి పదేళ్లలోపు చిన్నారులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. మరిన్ని వివరాలకు 9441072762 నంబరును సంప్రదించాలి.

తులసిమాల అలంకరణలో వేంకటేశ్వరులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చిన్నబజారులో వేంచేసిన వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామివారిని తులసి, పూల మాలలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు.

